జగిత్యాల, జూన్ 6 : మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చింది. దేశంలో ఉన్న ప్రతీ మహిళా అక్షర జ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ పథకాన్ని విద్యాశాఖ, సెర్ప్ ఉమ్మడి బాగస్వామ్యంతో ఈపథకాన్ని కొనసాగించనున్నారు. దశల వారీగా అమలు చేసే ఉల్లాస్ పథకంలో ముందుగా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరస్యులుగా చేయడంతో పాటు రెండో దశలో మధ్యలో బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదో తరగతితో పాటు వారి ఆసక్తిని బట్టి ఓపెన్ డిగ్రీ వరకు చదివించాలనేది ప్రభుత్వ లక్ష్యం. సామాజిక సాధికారతలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువురాని వారందరికీ చదవడం, రాయడం నేర్పించడమే ఉల్లాస్ పథకం ప్రధాన లక్ష్యం. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యుల్లో కేవలం 50 శాతం మందికి మాత్రమే సంతకం చేయడం వచ్చని, మిగిలిన సగం శాతం మంది వేలి ముద్రలు వేస్తారనేది ప్రభుత్వం దగ్గర ఉన్న అధికారిక సమాచారం. మహిళలందరికీ చదవడం, రాయడం నేర్పించాలనే ఉల్లాస్ పథకం ఉద్దేశం.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 7-6-2025 పేజీలు : 6

# వయోజన విద్యకు 'ఉల్లాస్'

జన జన साक्षर



- చదువు రాని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కార్యక్రమం - నిరక్షరాస్యులను గుర్తించే పనిలో డీఆర్‌డీఏ సిబ్బంది

## 'బడిబాట'ను ? విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి
- తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి - పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో,జూన్ 06, (ప్రజాజ్యోతి) : బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2 లో..




## ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జూన్ -06:
ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

3 లో..



# 11 ఏళ్ల మోదీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

**వరల్డ్ నెంబర్ 1 లీడర్ ప్రధాని మోదీ....**

**వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక , సాహసోపేత నిర్ణయాలతో 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన....**

**11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతం చేయాలి...**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 06, (ప్రజాజ్యోతి)**
11 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో దేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గ్లోబల్, వరల్డ్ మోస్ట్ పాపులర్ నంబర్ వన్ లీడర్ స్థానంలో ప్రధాని మోదీ ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా , చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో 2014 నుండి మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి నాయకులు, తిమ్మాపూర్ మండలం ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశానుసారం , రాష్ట్ర పార్టీ సూచన మేరకు, 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్ప సాకారం పేరిట తిమ్మాపూర్ మండలంలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండప ప్రాంగణంలో స్థానిక నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ సతీష్, అధ్యక్షత వహించిన బొంతల కళ్యాణ్ చంద్రలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నాయకత్వంలో భారతదేశ దిశా దశ మారిందన్నారు. ఆత్మనిర్భార్ భారత్ , మేకిన్ ఇండియాతో దేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన, చారిత్రక నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పతంలోకి తీసుకువెళ్లాయన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింద న్నారు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు వెన్నులో వణుకు పుట్టించి దాయాదిదేశంపై సాధించిన చారిత్రక విజయంతో దేశ కీర్తి , ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే 11 ఏళ్ల మోదీ విజయవంత పాలన ప్రస్థానంపై జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ... సంకల్ప సాకారం పేరిట పలు కార్యక్రమాలను ,



ప్రోగ్రాంలను చేపట్టా లని జాతీయ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ ప్రోగ్రాంలన్నీ బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ప్రధానంగా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు తమ తమ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ముఖ్యంగా అమ్మ పేరిట ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు . అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను చేపట్టాలని , పార్టీ సూచన పత్రంలో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేపట్టాలని సందర్భంగా పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధానిమోదీకి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. సమావేశానంతరం అనంతరం శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణమండప ప్రాంగణం వద్ద బిజెపి శ్రేణులు పలు మొక్కలు నాటారు.

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి**

**- తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి - పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో,జూన్ 06, (ప్రజాజ్యోతి)**



బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు

**నిరుపేదల చిరుకాల స్వప్నం సాకారం**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం**

**శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులు**



**కొనరావుపేట: జూన్.6(ప్రజా జ్యోతి)** మండలంలోని బావు సాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో పసుల నరసవ్వ నగరం చిలుకవ్వ ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేగంగా పడుతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా ముందుకు కొనసాగుతున్నాయని తెలిపారు లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తోందని ప్రభుత్వం మొదటి దఫలోనే ఇండ్లు పూర్తి చేసుకుంటామని మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి నందు గౌడ్ జంగం సంజీవ్ పాల్గొన్నారు

## కొనరావుపేట మండలంలో ఘనంగా బడిబాట

**కొనరావుపేట: జూన్.6(ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం మండలంలోని సుద్దాల ధర్మారం గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఇ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మన పాఠశాలలో విద్యార్థులూ అడ్మిషన్ తీసుకొనేలా అవగాహన కల్పించాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించినట్లయితే తల్లితండ్రులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు

## 11 ఏళ్ల పాలనలో భారత దేశ దిశ దశ మార్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం

**కొనరావుపేట: జూన్.6(ప్రజా జ్యోతి)**



భారత దేశ ప్రధాని 11 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని భారతదేశాన్ని అత్యున్నత స్థాయిలో తీసుకెళ్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం అని భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు శ్రీ మీర్యల్ కార్ బాలాజీ అన్నారు మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం మండల కార్యశాఖ సమావేశం నిర్వహించడం జరిగింది, భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరల కాలంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాల మరియు, మహిళల సాధికార గురించి, మాట్లాడరూ అలాగే భారత దేశం ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థ ను అధిగమించినదాని తెలిపారు అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు ఇష్ట కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేష్ ను శాలువాతో సన్మానించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అల్లాడి రమేశ్, మాట్లాడుతూ వికాసిత్ భారత్ లక్ష సహకారం దిశగా విశ్వాసంతో ఎన్నో చరిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకున్నమని అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో ముందుకెళ్లిందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణస్వామి మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్,బీజేపీ నాయకులు బైరగోని సురేష్ గౌడ్, కన్వీనర్ బర్కం రమేష్, కో కన్వీనర్ చీకటి మధు, కూస సురేష్, దుర్గం తిరుపతి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కో కన్వీనర్ సురభి సురేష్ రావు, తీగల జయశ్రీ,జెట్టి విజయ్,యశోద రాజు,ఎర్ర నాగరాజు కాసర్లఅఖిల్,మల్లవేణి విజయ్, కదర్ల వికాస్, గుండా శ్రీకాంత్, చీకటి శ్రీనివాస్ చీకటి వెంకటేష్, రేపాక తిరుపతి, ఉన్నారు

## ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి**

**గోదావరిఖని , జూన్ 6 (ప్రజా జ్యోతి)**



ఎలాంటి రోగ లక్షణాలు లేకపోయినప్పటికీ ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి సూచించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత,ఊర్మిళ,ప్రియ దర్శిని,సానిటరీ జవాన్ సోమేశ్వర్ పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లా జట్టుకు బంగారు పతకం

**కరీంనగర్ టౌన్,మే జూన్ 06 ,ప్రజాజ్యోతి:**



తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 47వ తెలంగాణ స్టేట్ లెవెల్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో కరీంనగర్ జిల్లా బాలుర జట్టు బంగారు పతకం సాధించినట్లు కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు,బాసర వేణి లక్ష్మణ్ తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 04 నుండి 06 వరకు నల్గొండ జిల్లా నక్రేకల్ లో జరిగిన జూనియర్స్ బాయ్స్,గర్ల్స్ హాండ్బాల్ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా పై ఫైనల్ లో 20-13స్కోర్ తో కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానం లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు.బంగారు పతకం సాధించిన జిల్లా జట్టును ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్ గారు జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్,రమణ రావు,,అధ్యక్ష కార్యదర్శులు,కోచ్ మూల వెంకటేష్,మేనేజర్ శ్రీకాంత్ అభినందించారు,

## ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 6**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల ఆయిల్ తోటను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున పరిశీలించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్లలో భారతదేశ దిశ దశ మార్చిన మోడీ సర్కార్

**బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చొప్పదండి ,జూన్ 6 ( ప్రజా జ్యోతి):** 2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత దేశ దిశా దశ మార్చిందని , గత 11 ఏళ్లలో దేశం కోసం ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల (వర్క్ షాప్) కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరైన బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూబిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం చొప్పదండిలో బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనమాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్ధవంతమైన ,నిర్ణయాత్మక నాయకత్వంలో, వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, ఎంపిటిసిల మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కోటేష్, సర్పంచ్ గుంట రవి, బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి ,విలాసాగరం అంజయ్య, బద్దన పెల్లి రాజేందర్, ఎడ్ల సురేష్ ,ముద్దం చందు ,దయ్యాల శేఖర్, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మడ్డి పరశురాములు, తాటికొండ కుమార్, దూస చిరంజీవి, గసికంటి రవి ,మండల సతీష్, ఏం.ముని, అయిదా మారుతి, తిరుపతి, కుక్కల అంజయ్య, తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జూన్ -06:** ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు సెప్టెంబర్ 2021లో 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్





సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్యల మేరకు కోతకు పూర్తయిన ఆయిల్ ఫామ్ రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వచ్చే సంవత్సరం మార్చిలోగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి అవుతూ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గేలల కోత పూర్తయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్న వాహనానికి జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, అర్టికల్చర్ అధికారి మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

# పేరుకుపోయిన చెత్త తొలగింపు




ప్రజాజ్యోతి

06 Jun 2025 - Page 4

కాగితం మీద పచ్చదనం నేల మీద చెత్తదన

- చెత్త ఎక్కువచిత్తశుద్ధి ఎక్కడ?

**రామగిరి, జూన్ 6 (ప్రజాజ్యోతి):**
"కాగితం మీద పచ్చదనం%% నేల మీద చెత్తదనం!" అనే శీర్షికతో ప్రజాజ్యోతి వార్త కథనం ప్రచురితం చేసిన నేపథ్యంలో, రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న అపశుభ్రతపై అధికారులు చైతన్యం ప్రదర్శించారు. శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి చెత్తను తొలగించారు. చిన్నారులు చదువుకునే పాఠశాల ముందు ప్లాస్టిక్ కవర్లు, వాడిన ప్లేట్లు, బాటిళ్లు, ఆహార అవశేషాలు పేరుకుపోయిన దృశ్యాలు జన ఆరోగ్యాన్ని తీవ్రంగా ముప్పుపెట్టే పరిస్థితిగా మారిన వేళ, ప్రజాజ్యోతి వార్త ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ అంశంపై అధికారులు స్పందించటం హర్షించదగినది. శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించి, చెత్తను శుభ్రం చేయించడం, ప్లాస్టిక్ ద్రవ్యాలను వేరుచేసి తొలగించడం, దోమల వృద్ధికి కారణమయ్యే నిల్వనీళ్లను తొలగించడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ ఘటన మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన సమస్యలపై అధికారుల స్పందన ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో తెలియజేస్తోంది. ప్రజావాణిని ప్రతిబింబించే ప్రజాజ్యోతి వార్తాపత్రిక ప్రభావంతో గ్రామాల్లో మార్పు సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఆపరేషన్ సింధూరుఓ చరిత్రత్మకమైన విజయం

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 6**
ఆపరేషన్ సింధూరు బిజెపి పార్టీ కి ఓ ఘనవిజయమైన చరిత్ర గా నిలిచిపోతుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ కొనియాడారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పుల కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిదె కిషన్ బిజెపి సీనియర్ నాయకులు తోట శ్రీధర్ యనగందుల సంతోష్ పురేళ్ళ దిలీప్ కొత్తకోట నాగరాజు కారు పాకల శంకర్



సముద్రాల శ్రీనివాస్ పందిళ్ళ తిరుపతి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు



**జమ్మికుంట, జూన్06( ప్రజాజ్యోతి):**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్, హుజురాబాద్ లో ఇచ్చిన ఇళ్ళ స్థలాల సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు...

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మూలసాల పెగడపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్-06:**
రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూలాల కుమారస్వామి మృతి జమ్మికుంట మున్సిపాలిటీకి తీరని లోటు

**కుమారస్వామి సేవలు మరువలేనివి**



**జమ్మికుంట,జూన్06( ప్రజాజ్యోతి):**
ఆబాది జమ్మికుంట కు చెందిన పులాల కుమారస్వామి గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీ వరకు బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ హుజూరాబాద్ లో కొన్ని సంవత్సరాలుగా నిర్వహించిన సేవల గాను ఎందరో అధికారుల నుండి అవార్డులు అందుకున్న వ్యక్తి, మున్సిపల్ బిల్లు వసూల్ రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడం తన వంతు ఎంతో కృషి ఉందని అన్నారు. గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. బాల మిత్రులందరికీ పెద్దకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బత్తిని సది గౌడ్, పూదరి విజయ్ గౌడ్, పంజాల శీను రాజు సారయ్య రచ్చ గణేష్ సుమన్, బిట్ల రమేష్ అనిల్, శీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, జూన్06 ( ప్రజాజ్యోతి):



పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హుజూరాబాద్ నియోజకవర్గ ముస్లిం కుటుంబ సభ్యులకు నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..ఈ పండుగ త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక అని, మానవతా విలువలను పరిరక్షిస్తూ, అన్నదమ్ములలా మమకారంతో జీవించే సమాజాన్ని నిర్మించేందుకు బక్రీద్ మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఆనందం అల్లేసి, ప్రతి రైతు పంటలు బాగా పండాలన్న ఆశతో, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల లోనే మెరుగైన విద్య

### మండల విద్యా అధికారి సిరి మల్ల మహేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 6



ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని రకాల సౌకర్యాలతో అనుభ వాగ్యమైన ఉపాధ్యాయుల తో విద్య బోధన చేయడం జరుగు తుందని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని మండల విద్యాధికారి సిరిమల మహేష్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు ప్రతి ఇల్లు తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన పనులు చేపట్టాలి

### డిప్యూటీ జడ్పీ సీఈవో గీత



కోనరావుపేటజూన్.6(ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన పనులు చేపట్టేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని డిప్యూటీ జడ్పీ సీఈవో గీత అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఇప్పటివరకు మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంతమంది పనులను చేపట్టారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గ్రామాల్లో కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి,హౌసింగ్ ఏఈ ప్రవంతి,పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజగిరి షరీఫ్ దర్గా

**సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గా**

**మత సామరస్యానికి ప్రతీక బక్రీద్**

**వివిధ రాష్ట్రాల నుండి హాజరు కానున్న వేలాది భక్తులు**



**జమ్మికుంట, జూన్06( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహు అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల,మత,వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజిగిర్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు బక్రీద్ పండుగ జూన్07 నుండి జూన్09 వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. వివిధ జిల్లాల నుండే కాక, మహారాష్ట్రా, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారు.

**దర్గా ప్రాశస్త్యం :**

తెలంగాణాలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించినారు.సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహుఅలైతో పాటు ఆయన సోదరుడైన హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది.

ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్ లోనీ సూక్తులను ప్రజలకు తెలియజేస్తు మధ్యయుగాల కాలంలో అరబ్బు దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని విశ్వమానవ సమానత్వాన్ని చాటుతు బిజిగిర్ షరీఫ్ చేరుకొని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ శాంతులలో జీవనం గడుపగలినారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో తేది 07-06-2025 నుండి మూడు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి తీర్చుతారని ప్రసిద్ధి.

**ఉర్సు ఉత్సవాలు :**

ఉర్సు ఉత్సవాల సందర్భంగా 07వతేదీ శనివారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతవలి మహ్మద్ అక్బర్ అలీ దర్గా కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగే చాదర్ గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైద్రబాద్ నుండి తెచ్చిన చాదర్లు శనివారం తేది 07-06-2025 సాయంత్రం ప్రత్యేకంగా దర్గాలోని సమాధులకు అలంకరించనున్నారు. శనివారం రాత్రి కొత్తగూడెం వాస్తవ్యులైన కీ.శే.గాజి గోవర్ధన్ మిత్రబృందం సుమారు మూడువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు. శనివారం బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంధల్ షరీఫ్ (గంధలేపనం) ను మొగుళ్లపల్లి తో పాటు పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళతాళాల మధ్య సంధల్ ను ఊరేగింపుగా దర్గాకు తీసుకొవచ్చి భక్తిశ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలి సమ్మేళనాలు జరుపుతారు. ఈ ఖవ్వాలి కార్యక్రమంలో మహారాష్ట్రలోని లాతూర్ కు చెందిన ప్రముఖ ఖవ్వాలి పార్టీ నాందేడ్ కు చెందిన మహ్మద్ సలీమ్ పాషా బృందం ఖవ్వాలిలు అలపించనున్నారు.

**భక్తుల నమ్మకం :**

ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రాక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హిందు, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గాషరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదటపడిన తర్వాత "కందుర్లు" పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. కొత్తగూడెంకు చెందిన భక్తుడు కీ.శే.గాజి గోవర్ధన్ మిత్రబృందం వారు గత 18 సంవత్సరాల నుండి ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు హాజరుకానున్న ప్రజాప్రతినిధులు:**

దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి తేదీ 08-06 -2025 ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం, జమ్మికుంట తహసిల్దార్ ఎన్ వెంకట్ రెడ్డి, బిజిగిర్ షరీఫ్ గ్రామ కార్యదర్శి ఇంగ్లే రాజు తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొనున్నారు. ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు :**

దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు దర్గా ముతవల్లి కమిటీ దర్గాను, మినార్లు, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్,వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్లు దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్బీదర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షా హుస్సేన్ సభ్యులు అహ్మద్,లతీఫ్ హుస్సేన్, ఆజమ్,జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు..



# అంకుషాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్**



**జమ్మికుంట,జూన్06( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరులూరి కిషోర్ అన్నారు. జమ్మికుంట తహశీల్దార్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందినటువంటి అందరికీ 180 గజాల చొప్పున అందించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కొన్ని గుంటలలో అక్రమ కట్టడాలు కడుతున్నారని, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వవో ని కాపాడాలని, లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయబడతామన్నారు..

# రిషిక పిల్లల హాస్పిటల్ లో తల్లి పిల్లల సేవలు ప్రారంభం

**కార్పొరేట్ హాస్పిటల్స్ కి దీటుగా అత్యుత్తమ వైద్యసేవలు**

**చిన్నపిల్లల వైద్యం కోసం అందుబాటులో ఆరోగ్య శ్రీ సేవలు**

**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి .రమేష్**






**జమ్మికుంట,జూన్06 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు 7 సంవత్సరాలుగా చిన్న పిల్లలకు కార్పొరేట్ హాస్పిటల్స్ కి దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న రిషిక హాస్పిటల్ లో ఇక నుండి మరొక మెట్టు ఎక్కి చిన్నపిల్లల ప్రత్యేక వైద్యంతో పాటు తల్లి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి .రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. రమేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో గల రిషిక పిల్లల హాస్పిటల్ నందు తల్లి పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ కు ఒకే హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య సౌకర్యాలు ఉండాలనే ఉద్దేశంతో డాక్టర్ కె .జ్యోతి రెడ్డి, స్త్రీల, ప్రసూతి వైద్యనిపులు ఇక నుండి రిషిక పిల్లల హాస్పిటల్ నందు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిషిక హాస్పిటల్ లో అందించే సేవలు అల్ట్రాసౌండ్ స్కానింగ్, నార్మల్ డెలివరి, సిజీరియన్ డెలివరీస్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ వైద్య సేవలు, నెలసిరి సమస్యలు తెల్లబట్ట,ఎర్రబట్ట, లాప్రోస్కోపిక్ సేవలు,గర్భశాయ శస్త్ర చికిత్సలు,ఇన్ఫర్టిలిటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.. క్యాష్ లెస్ సేవలు, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకము తల్లి పిల్లలు ఉండడానికి ప్రత్యేకమైన గదులు ఉన్నాయని ఈ యొక్క అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బక్రీద్ పండగ సందర్భంగా భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల టౌన్,జూన్ 6, (ప్రజాజ్యోతి)**
శనివారం రోజున జరగబోయే బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**కొనరావుపేట:జూన్.6(ప్రజా జ్యోతి)**



మండలంలోని ధర్మారం గ్రామంలో గత 37 రోజులుగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సౌజన్యం తో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేసవికాల క్యాంపు విజయవంతంగా 37 రోజులు పూర్తి చేసుకొన్నారు అద్భుతమైన చివరి రోజు సందర్భంగా ధర్మారం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు వెంగలి వెంకన్న ,ఆసరీ బాలయ్య మాట్లాడుతూ ఈ క్యాంప్ ద్వారా పిల్లకు ఆటలు ఆనందం, ఉల్లాసం నైపుణ్యాలతో పాటు తెలివితేటలు మెరుగు పడుతాయని తెలిపారు వివిధ స్థాయిలో ఇండియన్ ఆర్మీ లో బిఎస్ఎఫ్ సి ఆర్ పి ఎఫ్ ఎస్ఎస్సి ఐటిబిఐ మరియు ఇండియా నేవీ సెలక్షన్ లో సెలక్ట్ కావాలని అన్నారు అలాగే విద్యార్థులు మద్యం, ధూమపానం, గంజాయి , మత్తు పదార్థాలకు బానిసల కావద్దని తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకి ఫీజు మినహాయించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్యకు వినతి**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు**

**జమ్మికుంట, జూన్06 ( ప్రజాజ్యోతి ):**




కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శు క్రవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టులు సరైన వేతనాలు లేక కనీస ఉద్యోగ భద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది జర్నలిస్టులు విద్యార్థుల ఫీజులు చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. జిల్లాలో అనేకమంది విలేకరులు జర్నలిజంలో నిబద్ధతతో పని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆదేశాలు జారీ చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిఈవో కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై డిఈవో సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, కొమ్ము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శంకర్, జర్నలిస్ట్ నాయకులు గౌతమ్, జి నరేష్, సుదర్శన్ రెడ్డి, ఆర్ శంకర్ రెడ్డి, జి కిరణ్, దీక్షిత్, తిరుపతి, ఎం సతీష్, ఏ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

